నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి 1
శుక్రవారం 04 ఆగస్టు 2023

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సైకి సన్మానం

నవతెలంగాణ-రాజంపేట్

రాజంపేట పోలీస్‌స్టేషన్లో సిద్దిపేట్ నుంచి బదిలీపై వచ్చి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సంపత్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యాదవ రెడ్డి మాట్లాడుతూ.. మండల ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ తమ సేవలను అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలకిషన్, కిసాన్ సెల్, మండలాధ్యక్షుడు జూకంటి సుధాకర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు గంగాధర్‌గౌడ్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు షేక్ జమీల్, బీసీ సెల్ అధ్యక్షులు సిద్ధిరాములు, మైనార్టీ సెల్ అధ్యక్షులు వాజిద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు భీమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోరం లేక మండల సాధారణ సర్వసభ్య సమావేశం వాయిదా

- ఎంపీడీవో నరేష్

నవతెలంగాణ-జుక్కల్

కోరం లేకపోవడంతో జుక్కల్ మండల సాధారణ సర్వసభ్య సమావేశం గురువారం వాయిదా వేసినట్టు ఎంపీడీవో నరేష్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యశోదా నీలుపటేల్ అధ్యక్షతన నిర్వహించతలపెట్టిన మండల సభకు మండలంలోని ఎంపీటీసీలు వివిధ కారణాలతో రాలేకపోయారు. కోరం సరిపడా సభ్యులు ఎనిమిది మంది ఎంపీటీసీలు అవసరం ఉన్నప్పటికీ కొంతమంది మాత్రమే వచ్చారు. కావాల్సిన సంఖ్య రాకపోవడంతో వాయిదా వేస్తున్నట్టు ఎంపీడీవో ప్రకటించారు. అనంతరం సమావేశం తెలియచేస్తామని సర్పంచులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు తెలిపారు.

# 29వ రోజుకు సమ్మె

- జీపీ కార్మికుల వినూత్న నిరసనలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

పారిశుధ్య కార్మికుల సమ్మె గురువారం 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జీపీ కార్మికులు వివిధ రూపాల్లో తమ నిరసన వ్యక్తం చేశారు.



బోధన్ : దూడకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు



ఎడపల్లి : గుర్రంకు వినతిపత్రం అందజేత..

**దూడకు వినతి పత్రం అందజేత..**

**బోధన్ :** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకో కపోవడంతో దూడకు వినతిపత్రం ఇచ్చి పంచాయతీ కార్మికులు వినూత్నంగా తమ నిరసన తెలిపారు. ఈ నిరసనలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు జి సాగర్, మండల అధ్యక్షులు రేఖా, సతీష్, గౌతం, లక్ష్మణ్, సాయిలు పాల్గొన్నారు.

**గుర్రంకు వినతి..**

**ఎడపల్లి :** సమ్మెలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికులు గుర్రంకు వినతిపత్రాన్ని అందజేశారు. ఐఎఫ్‌టీయూ దాసు, పోశెట్టి, జేఏసీ జిల్లా నాయకులు జంగం గంగాధర్, కారోబార్ మండలాధ్యక్షుడు రాజు, కృష్ణ, ఉపాధ్యక్షుడు పండరి, లక్ష్మణ్, గుణతేజ వెంకటాగౌడ్, పద్మావతి, రహమత్, కోకన్వీనర్ కుంట సంతోష్, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

**జుక్కల్ :** తమ న్యాయనైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ జీపీ కార్మికులు ఎంపీపీ సుర్నార్ యశోదా నీలుపటేల్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మండలంలోని 30 జీపీల వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**బోధన్ టౌన్ :** గ్రామాల్లో పలు సమస్యలు ఉత్పన్నమైతున్నాయని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని రాష్ట్ర జేఏసీ కన్వీనర్ దాసు అన్నారు. బోధన్ పట్టణంలోని సమ్మె శిబిరంలో దాసు పాల్గొని మాట్లాడుతూ.. జేఏసీగా అధికారులకు, ఎమ్మెల్యేలకు, మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చామని దాసు తెలిపారు.

**రెంజల్ :** మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మె కొనసాగుతోంది. సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

నవతెలంగాణ-విలేకరుల బృందం

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని ఐసీడీఎస్ అధికారులు సూచించారు. పలు చోట్ల తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గురువారం అవగాహన కల్పించారు.



వర్ని : గర్భిణులకు సీమంతాలు



రెంజల్ : మాట్లాడుతున్న సూపర్‌వైజర్

**వర్ని(చందూర్) :** మండల కేంద్రంలో అంగన్వాడీ సెంటర్లల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు సీమంతాలు, చిన్న పిల్లలకు అన్నప్రాసనం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్లం సాయరెడ్డి, ఉప సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, ఏఎన్ఎంలు, ఆశాలు, మహిళా సంఘాల అధ్యక్షులు, ఏపీఎం పద్మ తదితరులు పాల్గొన్నారు.

**రెంజల్ :** తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని, బిడ్డలు ఆరోగ్యవంతంగా ఉంటారని, ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి, స్థానిక సర్పంచ్ ముళ్ళపూడి శ్రీదేవి స్పష్టం చేశారు. మండలంలోని దండిగుట్ట అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా మండలి అధ్యక్షురాలు, సీఏ వరలక్ష్మి, అంగన్వాడి కార్యకర్త రాజమణి, ఆశావర్కర్ కవిత, ఉపాధ్యాయులు మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

**పిట్లం :** పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్రుపాలు అందించడం ఎంతో శ్రేయస్కరమని అంగన్వాడీ టీచర్ ప్రవీణ అన్నారు. మండల కేంద్రంలోని ఏడవ అంగన్వాడీ సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ముజాయుద్ద సమికి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

**జుక్కల్ :** మండల పరిషత్ కార్యాలయంలో అంగన్‌వాడీ కేంద్రాల టీచర్ల ఆధ్వర్యంలో సీడీపీవో ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించినట్టు సూపర్‌వైజర్ వినోద తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి యశోదా నీలుపటేల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తల్లిపాల విశిష్టతను వివరించారు.

**బోధన్‌టౌన్ :** పట్టణంలోని శక్కర్‌నగర్ 23వ వార్డులో గురువారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.

అనంతరం తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని గర్భిణీలు బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం మాలతి, మౌనిక, అంగన్వాడీ కార్యకర్తలు విమల, రాజేశ్వరి, ఉమారాణి, తార, అహ్మద్‌బీ, ఆశాకార్యకర్తలు సుప్రియ, రుక్మిణి, సుశీల పాల్గొన్నారు.

**బోధన్ :** మండలంలోని కల్దుర్కి, బండారుపల్లి, సాలూర, హూన్స గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చంద్రకళ, నానాపటేల్, సూపర్‌వైజర్లు గోపిలక్ష్మి, గంగావేణి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన మద్యం పాలసీకి రిజర్వేషన్ ఖరారు

నవతెలంగాణ-తాడ్వాయి

2023-25 సంవత్సరానికి నూతన మద్యం పాలసీ ద్వారా రిజర్వేషన్‌లను ఖరారు చేయడానికి జిల్లా ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ లక్కీ డ్రా తీశారు. గురువారం కామారెడ్డి ఐ.డి.ఓ.సి.లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ త్రిసభ్య కమిటీ అధికారుల ఆధ్వర్యంలో లక్కీ డ్రా చేపట్టారు. జిల్లాలో 49 మద్యం దుకాణాలకు గానూ 14 మద్యం దుకాణాల రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఇందులో గౌడ కులానికి 15 శాతం అనగా 7, ఎస్సీలకు 10 శాతం 5, ఎస్టీలకు 5 శాతం 2 మద్యం దుకాణాలు లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. 70 శాతం అనగా 35 మద్యం దుకాణాలు జనరల్‌కు కేటాయించారు. లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు ఇలా ఉన్నాయి. గౌడ కులస్తులకు 3,10,14,26,35,43,46 దుకాణాలు, ఎస్సీలకు 5,15,19,28,37 దుకాణాలు, ఎస్టీలకు 29,31దుకాణాలు కేటాయింపబడ్డాయి. కార్యక్రమంలో జిల్లా ఆబ్కారీ పర్యవేక్షకులు యస్.రవీంద్రరాజు, ఎస్సీ, ఎస్టీ, బీసీ అధికారులు, ఆబ్కారీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## భిక్కనూర్ తహసీల్దార్‌గా శివప్రసాద్

నవతెలంగాణ-భిక్కనూర్

మండల తహసీల్దార్‌గా నిర్మల్ ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓగా విధులు నిర్వహించిన శివప్రసాద్ బదిలీపై వచ్చి తహసీల్దార్ కార్యాలయంలో గురువారం బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు విధులు నిర్వహించిన తహసీల్దార్ ప్రేమ్‌కుమార్ కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. బదిలీపై వచ్చిన ఎమ్మార్వో శివప్రసాద్‌ను కార్యాలయ సిబ్బంది శాలువాతో సత్కరించారు.

## విద్యుత్‌షాక్‌తో ఆవు మృత్యువాత

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని చద్మల్ తండాకు చెందిన మంజ గోపాల్‌కు చెందిన ఆవు గురువారం ఉదయం ఇంటి నుంచి మేతకు వెళుతున్న సమయంలో తండాలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్‌షాక్ తగలడంతో ఆవు అక్కడికక్కడే మృతిచెందింది. ఆవు మృతితో సుమారు 40 వేల రూపాయల నష్టం వాటిల్లిందని విద్యుత్ అధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించాలని బాధితుడు కోరాడు.

## బీఎస్పీలో చేరిన రిటైర్డ్ హెచ్ఎం

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంగా పనిచేసి వాలంటరీ రిటైర్‌మెంట్‌గా పదవీ విరమణ చేసిన బర్ల రాములు గురువారం బహుజన సమాజ్ పార్టీలో చేరారు. జిల్లా ఇంచార్జి గైని గంగాధర్, బోధన్ నియోజకవర్గ ఇంచార్జి సిండి పాండు ఆయనకు పార్టీ కండువా వేసి పార్టీలో ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎడపల్లి మండలాధ్యక్షులు నాగభూషణం, కోశాధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల కొట్టాల తొలగింపు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని కొండాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని భూమిని గ్రామానికి చెందిన కొందరు పశువులు కొట్టాలు వేసుకొని గ్రామపంచాయతీ భూమిని స్వాధీనం చేసుకున్నారని జిల్లా కలెక్టర్‌కు సర్పంచ్ సత్యనారాయణ బుధవారం ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గురువారం ఎమ్మార్వో చంద్ర రాజేశ్వర్, ఎస్సై ప్రభాకర్ తదితరులు అక్కడికి చేరుకొని విచారణ చేపట్టారు. అనంతరం రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు.

## సాటాపూర్ పాఠశాల ఎస్ఎంసీ కమిటీ చైర్మన్‌గా ఎ.సంతోష్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ ప్రైమరీ పాఠశాల ఎస్ఎంసీ కమిటీ చైర్మన్‌గా ఆకం సంతోష్ ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ వికార్ పాషా, ఎంపీటీసీ ఎస్.కె అహమ్మద్‌లు శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కే. సాయిలు, ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయులు మూర్తి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నోటు పుస్తకాలు అందజేత

నవతెలంగాణ-ఎడపల్లి

మండల పరిధిలోగల తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో ఎడపల్లి ఎంపీపీ కే శ్రీనివాస్ పాఠశాల కళాశాల బాలికలకు రాత నోటు పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. అంతకుముందుగా బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలను పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ అందజేశారు.

## వికలాంగులకు ఫిజియోథెరపీ పరీక్షలు

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలోని భవిత పాఠశాలలో వికలాంగులకు ఫిజియోథెరపీ పరీక్షలు గురువారం నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన 8మంది విద్యార్థులకు ఫిజియోథెరపీ చికిత్సలు చేసినట్టు ఫిజియోథెరపిస్టు నవీన్ సాయి తెలిపారు. పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, పి.ఈ.టి హనుమంత్ రెడ్డి, ఐఈఆర్పి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని కాపాడుకుందాం

- ఆగస్ట్ 9, 10వ తేదీల్లో మహా పడావ్ విజయవంతం చేయండి
- జేఏసీ నాయకుల పిలుపు

నవతెలంగాణ-కంఠేశ్వర్



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని, ఆగస్టు 9, 10వ తేదీల్లో మహాపడావ్ విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం నిజామాబాద్ సిఐటియు కార్యాలయంలో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆగస్టు 9, 10న జరిగే మహాధర్నాపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా సహాయ కార్యదర్శి శివ, జిల్లా ఉపాధ్యక్షులు శివరాజ్, టీఎన్టీయూసీ నర్సింలు, మాట్లాడుతూ.. నరేంద్రమోడీ నాయకత్వంలోని కార్పొరేట్ అనుకూల కేంద్ర బీజేపీ ప్రభుత్వం బరితెగించి ప్రజా కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తున్నదన్నారు. జాతీయ సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తున్నదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు కొత్త లేబర్ కోడులతో కార్మిక వర్గం తిరిగి బానిసత్వంలోకి నెట్టబడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు, జిల్లా నాయకులు గంగారం తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ డిమాండ్
- బాన్సువాడలో మిషన్ భగీరథ కార్మికుల ర్యాలీ
- ఇంజనీర్‌కు వినతి

నవతెలంగాణ-నసురుల్లాబాద్ (బాన్సువాడ)



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, కార్మికులు

మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బాన్సువాడ పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెగా సంస్థ ఇంజనీర్‌కు వినతిపత్రం అందజేశారు. అంబేద్కర్ విగ్రహం నుంచి మెగా సంస్థ కార్యాలయం వరకు ర్యాలీతో వెళ్లి వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులు ఐక్యంగా ఉంటే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సిఐటియు యూనియన్‌లో చేరిన మెగా కంపెనీ నిర్వాహకులు కార్మికులకు వేధింపులకు గురి చెయ్యొద్దని ప్రత్యేకంగా కోరారు. అలాగే మిషన్ భగీరథ కార్మికుల వేతనాల పెంపు, జీవో నెంబర్ 60 లేదా జీవో 11ని అమలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథ స్కీంలో ఎలక్ట్రిషన్, ఆపరే టర్స్, వాల్వ్ ఆపరేటర్స్, ల్యాబ్ టెక్నీషియన్స్, వాచ్మె న్, సూపర్వైజర్, తదితర హోదాల్లో పనిచేస్తు న్నారని, మిషన్ భగీరథ స్కీమ్‌లో సుమారు 16 వేల మంది కార్మికులు పనిచేస్తు న్నారని తెలిపారు. భగీరథ కార్మికుల శ్రమ ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వానికి బహుమతులు వచ్చా యని వివరించారు. రాష్ట్ర ప్రభు త్వం కంపెనీలకు ఇచ్చే ఎస్ఎస్ఆర్ రేట్లు 18 వేలకు పైగా చూపిస్తున్నారని, కానీ కార్మికులకు మాత్రం 8500 నుంచి 12 వేల రూపాయల లోపు మాత్రమే వేతనం చెల్లించడం చాలా దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో నాయకులు కలిల్, రవీందర్, మిషన్ భగీరథ అధ్యక్షుడు రూప్‌సింగ్, కార్యదర్శి పండరి బాల్‌రాజ్, మొగులయ్య, అంబర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరేసుకుని ఇద్దరు ఆత్మహత్య

- అనారోగ్యంతో ఒకరు
- కుటుంబ కలహాలతో మరొకరు

నవతెలంగాణ-భిక్కనూర్

ఉరేసుకుని వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని భగిర్థిపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబీకులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చిన్న నారాయణ (65) గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. గురువారం మధ్యాహ్నం కడుపునొప్పి బాధ భరించలేక జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**కుటుంబ కలహాలతో వ్యక్తి..**

మండలంలోని భగిర్థిపల్లి గ్రామంలో కుటుంబ కలహాలతో వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు, కుటుంబీకులు తెలిపిన ప్రకారం గ్రామానికి చెందిన హరిబాబు (27) కుటుంబ కలహాల కారణంగా వ్యవసాయ బావి వద్ద 'తన చావుకు కారణం ముగ్గురు వ్యక్తులు' అని సెల్ ఫోన్‌లో వీడియో తీసి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు వ్యవసాయ బావి వద్దకు వెళ్లి హరిబాబును ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి మార్గమధ్యలో చనిపోయినట్లు తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు అనుమానితులైన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-తాడ్వాయి



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్

తల్లి పాలు ఆరోగ్యానికి మంచివని, బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి పాలు పట్టించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐ.డి.ఓ.సిలోని కాన్ఫరెన్స్ హాల్‌లో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రసవమైన వెంటనే వచ్చే ముర్రుపాలు రోగనిరోధక శక్తిని పెంచి బిడ్డను అనేక వ్యాధులు రాకుండా కాపాడతాయని అన్నారు. అధికారులు గ్రామ స్థాయిలో బిడ్డ పుట్టిన ఆరుమాసాల వరకు తల్లిపాలు తప్పనిసరిగా పట్టించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ స్థాయిలో ఇంటింటికి వెళ్లి పాలిచ్చే తల్లులకు, గర్భిణులకు, తల్లిపాల ప్రాముఖ్యతపై ఏ.ఎన్.ఎం.లు, ఆశ, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించే విధంగా అధికారులు చూడాలన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై రూపొందించిన యానిమేటెడ్ చిత్రాలు, వీడియోలు, కరపత్రాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. పిల్లలు ఆరోగ్యవంతులుగా మారడానికి తల్లిపాలు దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా ఒక తల్లి తన బిడ్డకు ఇవ్వగల మొట్టమొదటి కానుక తల్లిపాలు కరపత్రాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి రమ్య, డీఎంఅండ్‌హెచ్ఓ లక్ష్మణ్ సింగ్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రెడ్డి, సిడిపిఓలు, అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా విద్యాధికారి రాజు

నవతెలంగాణ-తాడ్వాయి

ఉపాధ్యాయులు ప్రభుత్వం నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని డీఈవో రాజు తెలిపారు. తాడ్వాయి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ తెలుగు శిక్షణ తరగతులను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణ తరగతులను ఉపయోగించుకొని విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణ సమయంలో గైర్హాజరు కాకుండా రావాలని సూచించారు. ఉపాధ్యాయులు సెషన్ల వారిగా శిక్షణను వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి రమణ, ఎంఈఓ రామస్వామి, సెషన్ ఇన్చార్జి సంగారెడ్డి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి, రిసోర్స్ పర్సన్ సంగా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలు పరిశీలన

నవతెలంగాణ-తాడ్వాయి

వరి, మొక్కజొన్న, పత్తి, సోయాచిక్కుడు క్షేత్రాలను గురువారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి భాగ్యలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలకు వివిధ పంటల్లో గమనించిన చీడపీడలు అలాగే పోషక లోపాలు సవరణ గురించి వివరించారు. ముఖ్యంగా వరిలో కాండం తొలచు పురుగు ఉధృతిని గమనించారు. పత్తిలో అధిక వర్షాలకు మొక్కలు ఎదుగుదల తక్కువగా ఉండడం గమనించారు. ఆమె వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీకాంత్, రాకేష్, వ్యవసాయ విస్తరణ అధికారి, రైతులు రాజు, రమేష్, బాల్ రాజు, సురేష్‌రెడ్డి, గంగారెడ్డి, లింగం తదితరులు పాల్గొన్నారు.

## అనాథలను దత్తత తీసుకున్న శిశుసంక్షేమ శాఖ

నవతెలంగాణ-భిక్కనూర్

అనాథ పిల్లలను జిల్లా శిశుసంక్షేమ శాఖ గురువారం దత్తతగా తీసుకున్నారు. మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన శ్యామర్తి సత్తయ్య ఆయన భార్య బుజ్జి ఇటీవల మృతి చెందగా వారి ఇద్దరి పిల్లలు అనాథలుగా మారారు. ఈ విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు శిశు సంక్షేమ శాఖ అధికారులకు సమాచారం అందించగా వెంటనే బాల సంరక్షణ అధికారి స్రవంతి గ్రామానికి వచ్చి పిల్లలను దత్తతగా తీసుకొని బాలల సదనానికి తీసుకెళ్లారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సాయిరెడ్డి, సర్పంచ్ స్వామి, చిల్డ్రన్ ప్రొటెక్షన్ సోషల్ వర్కర్ వీణ, అంగన్వాడీ కార్యకర్త సుచరిత పాల్గొన్నారు.

## ఆర్డీఓను కలిసిన సహ చట్టం ప్రతినిధులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని ఆర్డీఓ కార్యాలయంలో నూతన ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన రమేష్ రాథోడ్‌ను సమాచార హక్కు చట్టం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ సభ్యులు అనంతరం ఆర్డీఓతో మాట్లాడుతూ.. ప్రతి మండల, గ్రామస్థాయిలో ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం-2005 బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షులు ఇంతియాజ్, మహ్మద్, నవీన్, ముజ్జిబ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 7న సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-సదాశివనగర్

ఈ నెల 7న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్టు ఎం.పి.డి.ఓ లక్ష్మీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని పేర్కొన్నారు. మండలంలోని సర్పంచ్ సకాలంలో హాజరై విజయవంతం చేయాలని తెలిపారు.

## సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని వినతి

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని బిటిఎస్ వద్ద ఉన్న సౌత్ క్యాంపస్‌లో 2,4 సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని కోరుతూ విద్యార్థులు క్యాంపస్‌లోని ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో ప్రిన్సిపాల్ లేకపోవడంతో ఖాళీ కుర్చీకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. 2,4 సెమిస్టర్ పరీక్షల సమయంలో టిజిటి, పిజిటి పరీక్షలు ఉన్నందున సెమిస్టర్ పరీక్షలను వాయిదావేయాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించడానికి టిజిటి, పీజీటీ పరీక్షలు విద్యార్థులకు ఉపయోగపడతాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## చిక్లిలో తాళం వేసిన ఇంట్లో చోరీ

నవతెలంగాణ-మాక్లూర్



మండలంలోని చిక్లి గ్రామంలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. స్థానికులు, కుటుంబీకుల కథనం ప్రకారం..చిక్లి గ్రామానికి చెందిన మార్నేని హరిచరణ్‌రావు ఇంట్లో కిరాయికి ఉంటున్న ద్యాగ నీలకంఠం తనభార్యతలో బుధవారం సాయంత్రం ఇంటర్ చదువుతున్న తన కూతురును హైదరాబాద్‌లో దింపడానికి వెళ్లారు. ఇంట్లో ఎవరు లేనిది గమనించిన దుండగులు రూ. లక్ష 20 వేలు, నాలుగున్నర తులాల బంగారం చోరీ చేసినట్లు తెలిపారు. ఘటన స్థలానికి ఎస్ఐ, పోలీస్ క్లూస్ టీం చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుధీర్ రావు తెలిపారు.

## రుణమాఫీ చేసినందుకు కృతజ్ఞతలు

- ఎమ్మెల్యేలతో కలిసి సీఎంను కలిసిన మంత్రి

నవతెలంగాణ-వేల్పూర్



రైతు రుణమాఫీని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కె చంద్రశేఖర రావు నిర్ణయం తీసుకున్నందన గురువారం సీఎం కేసీఆర్‌కు రాష్ట్ర రోడ్లు భవనాలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఉమ్మడి నిజామాబాద్ ఎమ్మెల్యేలతో కలిసికృతజ్ఞతలు తెలిపారు.

# రుణమాఫీ సంబురాలు

- సీఎం, మంత్రి, ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకాలు

**ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ రైతులు గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి ప్రశాంత్ రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేసి ఘనంగా సంబురాలు చేసుకున్నారు.**

నవతెలంగాణ-విలేకరులు

**కమ్మర్‌పల్లి:** కమ్మర్‌పల్లిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్, బాల్కొండలో మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, రైతులు పాలాభిషేకాలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రూ.19వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేయాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయంపట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆయా మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్లు, గ్రామ కోఆర్డినేటర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

**మోపాల్:** మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రూరల్ ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి నరేష్ మాట్లాడుతూ.. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీలను దాదాపుగా నెరవేర్చి ప్రజలకు ఓట్లు అడిగే దమ్ము ధైర్యం ఉన్న ఏకైక పార్టీ అని అన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతోపాటు రుణమాఫీ చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మోచ్చ శ్రీను, సమన్వయ సమితి మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎంపీపీ లతా కన్ని రామ్, సొసైటీ చైర్మన్ ఉమాపతి రావు, సెల్ కన్వీనర్ భూమయ్య, ఎంపిటిసి రమేష్, సర్పంచ్ పరుశురాం పాల్గొన్నారు.

**మాక్లూర్:** మండలంలోని చిక్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు చిత్రపటానికి జిల్లా జెడ్పీ చైర్మన్ డీ. విఠల్ రావు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ చేసినందుకు, రూ.80 కోట్లతో బినోల, కంఠం, చిక్లీ గ్రామాలకు లిఫ్ట్ ను మంజూరు చేసినందుకు కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశామన్నారు. ముందుగా మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డీవర్మింగ్ డే సందర్భంగా మాత్రలను వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అశోక్ కుమార్, శేకర్, ఎంపిటిసిలు ఈ. వెంకటేశ్వర్ రావు, సుజతనవిన్, డీ ఎం అండ్ ఏచ్ఓ సుదర్శనం, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ సరిత, ఎంపీడీఓ క్రాంతి, ఏంఇఓ రాజ గంగారెడ్డి, ప్రాథమిక వైద్యులు ప్రవీణ్, ఉప సర్పంచ్ రవి, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

**డిచ్‌పల్లి:** ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు రుణమాఫీ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని డిసిఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్, బీఆర్ఎస్ ఇందల్ వాయి మండల అధ్యక్షులు చిలువెరి గంగా దాస్ అన్నారు.గురువారం ఇందల్ వాయి మండల కేంద్రంతోపాటు, నల్లవెల్లి, గన్నారం, డిచ్ పల్లి మండలం లోని మెంట్రాజ్ పల్లితోపాటు ఇతర సహకార సొసైటీ లో కెసిఆర్, ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చిత్ర పాటలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమం లో సహకార సొసైటీ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి,చింత శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసిలు చింతల దాస్, కచ్చకాయల శ్రీనివాస్, ఎస్సీ సెల్ నిజామాబాద్ రూరల్ కన్వీనర్ పాశం కుమార్, అరటి రఘు, సిహెచ్ దాస్, బిరిష్ శెట్టి, సర్పంచులు కుమార్ నాయక్, పరుశురాం నాయక్,చందర్ నాయక్, మొచ్చ గోపాల్, పిండి గంగాధర్, ఎంపీటీసీ లావణ్య పాల్గొన్నారు.

**నందిపేట్:** మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మచ్చర్ల సాగర్ మాట్లాడుతూ . రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ రైతన్న గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి,కో ఆప్షన్ సయ్యద్ హుస్సేన్, ఉప సర్పంచ్ భరత్, మండల గోసంగి సంఘం అధ్యక్షులు గంధం రాజశేఖర్, పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షులు హైమద్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భాస్కర్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

**వేల్పూర్:** మండలలోని పోచంపల్లి సీఎం కేసీఆర్,రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, చిత్రపటాలకు రైతు బంధువు కోఆర్డినేటర్, ఉప సర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రైతులు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి ప్రశాంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. డిసిసిబి వైస్ చైర్మన్ కుంట రమేష్ రెడ్డి సీఎం, మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

**నవీపేట్:** మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత మరియు ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అంతకుముందు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తెలంగాణ తల్లి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

**ఏర్గట్ల:** రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పూర్ణానందం, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్,ఎంపీటీసీ జక్కని మధు సూదన్, తాళ్ళ రాంపూర్ పీఏసీఎస్ చైర్మన్ పెద్ద కాపుల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

**నిజామాబాద్ రూరల్:** నిజామాబాద్ రూరల్ మండలం గుండారం గ్రామంలో ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి సుమలత గోపాల్ రెడ్డి, ఎంపీపీ బానోత్ అనుష ప్రేమ్ నాయక్, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, మండల పార్టీ అధ్యక్షులు మధుకర్ రావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ గోపాల్ నాయక్ , మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు జమీర్ ఖాన్ , సొసైటీ చైర్మన్ శ్రీధర్, కెసిఆర్ సేవాదల్ రూరల్ కన్వీనర్ కోరువ దేవేందర్, మైనారిటీ నాయకులు అక్బర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**మోర్తాడ్:** సహకార సంఘం ఆధ్వర్యంలో సీఎం, మంత్రి ప్రశాంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ నవీన్, డైరెక్టర్లు పాల్గొన్నారు.



డిచ్‌పల్లిలో..



వేల్పూర్‌లో..



నవీపేట్‌లో..



ఏర్గట్లలో..



మోర్తాడ్‌లో..



కమ్మర్‌పల్లిలో..



నందిపేట్



మాక్లూర్‌లో..



మోపాల్‌లో..



నిజామాబాద్ రూరల్‌లో..

## ఘనపూర్‌లో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి



నట్టల నివారణ మందులు వేస్తున్న వైద్యులు

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా డిచ్ పల్లి మండల కేంద్రంలోని ఘనపూర్ గ్రామంలోని పాఠశాలలు, కాలేజీల్లో అల్బెండజోల్ టాబ్లెట్స్ ను గురువారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఇందల్ వాయి మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై శంకర్ మాట్లాడుతూ పాఠశాలలకు రాని పిల్లలకు 10 న మాత్రలు పంపిణీ చేస్తామని వివరించారు. కార్యక్రమంలోఎంఎల్ హెచ్ పి గంగ భవాని, ఎఎన్ఎంలు గొల్లపల్లి శైలజ, రజిత, ఆశ కార్యకర్తలు లక్ష్మి, వనిత, అరుణ, సరిత పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని జరిపినట్లు మెడికల్ ఆఫీసర్ ప్రసన్న ప్రియ తెలిపారు. మండలంలోని ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు నులిపురు గుల నివార ణకు మాత్రలు అందించినట్లు చెప్పారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భిణీలకు సీమంతం కార్యక్రమాలను నిర్వహించామన్నారు. వైద్యులు విజయ, పండరీ, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందులు పంపిణీ

నవతెలంగాణ-విలేకరులు



సిరికొండ : నట్టల నివారణ మందులు వేస్తున్న పశువైద్యులు

**మాకూర్:** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం మండల పశువైద్యులు డా. కిరణ్ దేశ్ పాండే, డా. ఉమామ సెహర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. కొత్త గడ్డి తినడం వల్ల, కుంటల్లో నిలువ ఉన్న నీటిని తాగడం వల్ల పశువుల దొబ్బకు నట్టలు చేరుతాయని దాని నుంచి రక్షించడం కోసం నట్టల నివారణ మందులను వేయించాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బారావు, పశు వైద్య సిబ్బంది విఎల్ఓటి. వినీత, జేవిఓ గంగజమున, విఏ పాషా, ఆఫీస్ సబార్డినేట్స్ శ్రీనివాస్, సజ్జత్, గోపాల మిత్రులు బేగ్, దిలీప్ పాల్గొన్నారు.

**సిరికొండ:** జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ, ప్రాథమిక పశువైద్య కేంద్రం సిరికొండ ఆధ్వర్యంలో పెద్ద వాల్గొట్, పోత్నూర్ గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు గురువారం వేశారు. కార్యక్రమంలో సిరికొండ పశువైద్యాధికారి డాక్టర్ బాబురావు, పోత్నూర్ సర్పంచ్ మంజుల బాలయ్య, పెద్దవాల్గొట్ సర్పంచ్ గంగాదాస్, పశువైద్య సిబ్బంది శ్రీనివాస్, చంద్రశేఖర్, సతీష్, పశుమిత్ర లు, వీడీసీ సభ్యులు, పాడిరైతులు పాల్గొన్నారు. 358 పశువులకు గాలికుంటు నివారణకు టీకాలు వేశారు.

**జక్రాన్‌పల్లి:** ఎఫ్ఎండి వ్యాక్సిన్‌తో పశువులలో రోగాలు రాకుండా ఉంటాయని మండల పశువైద్యాధికారి శిరీష గురువారం అన్నారు. మండలంలోని కేశ్ పల్లి గ్రామంలో పశువులకు ఎఫ్ఎండి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మైదాం మహేశ్వర్ ప్రారంభించారు. అవసరం ఉన్న పశువులకు నట్టల నివారణ మందులు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మైదం మహేశ్వర్, ఎంపీటీసీ మున్నూరు గంగాధర్, వార్డు సభ్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

**భీంగల్:** మండలంలోని బడా భీంగల్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈశిబిరాన్ని సర్పంచ్ సంజీవ్ ప్రారంభించారు. 1170 గొర్రెలకు, 13 ఆవులకు, 61 గేదెలకు నీలి నాలుక టీకాలను వేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి కృష్ణ, సిబ్బంది నరేష్, సంతోష్, సుమన్ తదితరులున్నారు

## పేదల కల నెరవేర్చందుకే డబుల్ ఇండ్లు

- ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్రంలో రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కల నెరవేరుతుందని ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారులను ఎంపిక కోసం లాటరీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎంపీపీ మాట్లాడారు. అర్హులైన లబ్ధిదారులు డబుల్ బెడ్ రూమ్ ఇల్లును పొందుతున్నారని తెలిపారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం అర్హులైన 19 మంది లబ్ధిదారులను లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ సురేష్, ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, డిప్యూటీ తహసిల్దార్ భాస్కర్, ఆర్ఐ శరత్, పంచాయతీ కార్యదర్శి శాంతి కుమార్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు అజ్మత్ హుస్సేన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్యాల సుభాష్ గౌడ్, బద్దం రాజశేఖర్, లోలపు సుమన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మొక్కలు పంపిణీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని కొలిప్యాక్ గ్రామంలో హరితహారంలో భాగంగా గురువారం ఎక్స్ ఎంపీపీ డికొండ హరిత పాల్గొని మహిళలందరికీ మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగు, బాలయ్య, సెక్రటరీ సుమలత పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ ప్రారంభం

నవతెలంగాణ-వేల్పూర్

మంత్రి ప్రశాంత్ రెడ్డి మంజూరు చేసిన మండలకేంద్రంలోని ఎస్ఎస్ఆర్ మినీ స్టేడియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ని గురువారం ఓపెన్ జిమ్‌ని డీసీసీబి వైస్ చైర్మన్ రమేశ్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచ్, ఉప సర్పంచ్, యువజన సంఘాలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే బిగాల

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన నేపథ్యంలో రైతులకు రుణాలు మాఫీ చేయాలని నిర్ణయించినందున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల గురువారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ప్రభుత్వం లో విలీనం చేయడం వల్ల 43000 సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగులగా మారనున్నారని అన్నారు. సుమారు 19వేల కోట్ల రుణాలు మాఫీ కానున్నాయని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా పని చేయాలి

- మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-మోర్తాడ్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని మాజీ మంత్రి, పిసిసి కోశాధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత సునీల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన సదర్భంగా మండలకేంద్రంలోని లలిత్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి పౌరునికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పనితీరు ఉంటుందని అన్నారు. ఎన్నికల కోసం మేనిఫెస్టోను అమలు చేయలేక అవస్థలు పడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏ మేరకు సంక్షేమ పథకాలు అందిస్తుందని ప్రశ్నించారు. ఇరిగేషన్ పథకం పేరుతో కోట్ల రూపాయలను కల్వకుంట్ల కుటుంబం దోచుకు తింటుందని అన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే వ్యవసాయ భూములను కూడా లాక్కుంటారని అన్నారు. కల్వకుంట్ల కుటుంబం ఎత్తిపోతల పథకంతో తమ కుటుంబానికే ఎత్తిపోసుకోవడానికి పరిమితమవుతుందనిరాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ దుయ్యబట్టారు. తెలంగాణ ప్రజల ఆస్తులను కల్వకుంట్ల కుటుంబం దోచుకుంటుందని వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో చెక్ డ్యాములు నిర్మాణం బీటి రోడ్లు అంటూ మంత్రి కోట్ల రూపాయల నిధులు పక్కదారి పట్టిస్తూ దోచుకు తింటున్నాడని అనిల్ విమర్శించారు. పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మహేష్ గౌడ్ అరికెల నర్సారెడ్డి గడుగు గంగాధర్ అన్వేష్ రెడ్డి భూపతిరెడ్డి, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్
- పంచాయతీ కార్మికుల బిక్షాటన
- కండ్లు, నోరు, చెవులు మూసుకుని నిరసన

నవతెలంగాణ-మాక్లూర్/మోర్తాడ్/కమ్మర్‌పల్లి/నవీపేట్



మాక్లూర్ : మాట్లాడుతున్న నూర్జహాన్

గ్రామమపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు పంచాయతీ కార్మికులు సమ్మె శిబిరంలో ఆమె మాట్లాడుతూ.. 29 రోజులుగా జరుగుతున్న గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపకుండా విచ్ఛిన్నానికి చొరవ చూపుతుందని అన్నారు. ఈ చర్యలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. జూన్ నెలలో రాష్ట్ర ప్రభుత్వానికి 14 డిమాండ్లపై సమ్మె నోటీస్ ఇవ్వగా వాటిపై చర్చించడానికి కూడా అధికారులకు, మంత్రికి తీరిక లేకపోయిందని తెలిపారు. దేశంలోనే అత్యధిక వేతనం తీసుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి కార్మికుల వేతనాలు కూడా పెంచాలని అడగడంలో తప్పేముందని అన్నారు. పంచాయతీ కార్మికుల సమ్మె విచ్ఛిన్నం చేయడానికి పోటీ కార్మికులను తీసుకువచ్చి వారి మధ్య విభజన తీసుకువచ్చే చర్యలను ప్రభుత్వం మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సిఐటియు జిల్లా నాయకులు కొండ గంగాధర్, కారోబార్లు పాల్గొన్నవారు.

**మోర్తాడ్:** జీపీ కార్మికులు తెలంగాణతల్లి విగ్రహం వద్ద పూలమాలలు వేసి బిక్షాటన నిర్వహిస్తూ ప్రభుత్వానికి నిరసన తెలిపారు. డిమాండ్ల సాధనకోసం సమ్మె చేస్తున్న ప్రభుత్వ స్పందన లేకపోవడంతో భిక్షాటన నిర్వహిస్తున్నామన్నామని ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి కిషోర్ అన్నారు.

**కమ్మర్‌పల్లి:** మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె సందర్భంగా కార్మికులు నోరు, కండ్లు, చెవులు మూసుకుని వినూత్నంగా ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బంది, వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు వెంకటరమణ మాట్లాడారు. కార్యక్రమంలో కారోబార్లు భరత్, తలారి రాజేశ్వర్, బాజే సాహెబ్, సురేష్, నరేందర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**నవీపేట్:** సఫాయి కార్మికుల నిరవధిక సమ్మె డిమాండ్లను పరిష్కరించకుంటే సఫాయి కార్మికుల కోపాగ్నికి కెసిఆర్ ప్రభుత్వం బలి కాక తప్పదని జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దాసు అన్నారు. మండల కేంద్రంలో సఫాయి సిబ్బంది చేస్తున్న సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాల్లో సఫాయి కార్మికులను పర్మినెంట్ చేసే విధంగా జీవో జారీ చేయాలని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్, పిడిఎస్‌యూ నాయకులు గౌతం, మేకల ఆంజనేయులు, లక్క గంగారం, తులసి రామ్ పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న కల్వర్టుల పరిశీలన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని గన్నారం గ్రామంలో భారీ వర్షానికి కల్వర్టులు తెగిపోయిన కల్వర్టలను అధికారులు గురువారం పరిశీలించారు. కల్వర్టులు తెగిన విషయాన్ని ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ దృష్టికి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలివెరి గంగా దాస్, రైతులు తీసుకెళ్లారు. స్పందించిన ఆయన పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులకు కల్వర్టులు, ఇతరత్రా వాటిని సందర్శించి వివరాలను తెలుసుకొని నివేదికను అందజేయాలని ఆదేశించారు. ఎస్టిమేట్‌ను త్వరలో వేసేస్తే నిధులను మంజూరు చేసి పనులను పూర్తి చేసే విధంగా చూస్తానని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. నిధులు మంజూరైన వెంటనే పనులను పూర్తి చేస్తామని పంచాయతీరాజ్ శాఖ ఈఈ రైతులకు, నాయకులకు వివరించారు. ఇందల్‌వాయి మండలంలోని వెంగళ్ పాడ్ నుండి గన్నారం గ్రామ వరకు బీటీ రోడ్డుకు ఎస్టిమేట్ వేసి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కు అందజేశామని, త్వరలో మంజూరు వచ్చే అవకాశం ఉందని వారన్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో గ్రామాల్లో అత్యవసరంగా ఉన్న వాటిని సందర్శించామని అధికారులు తెలిపారు. వారి వెంట బిఆర్ఎస్ ఇందల్ వాయి మండల అధ్యక్షులు చిలివేరి దాస్, పీఆర్ ఏఈ కిషన్ నాయక్, ఎంపీటీసీ లావణ్యరవి, సహకార సొసైటీ డైరెక్టర్ రామ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ

కామారెడ్డి

3

శుక్రవారం 04 ఆగస్టు 2023


## ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నరసింహను నియమించాలి



**నవతెలంగాణ-బోధన్ టౌన్**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా కమిషన్ మాజీ చైర్మెన్ చిలకమర్రి నరసింహను నియమించాలని బోధ న్ నియోజకవర్గ లంబాడ హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు దియావత్ సంతోష్ కుమార్ తెలిపారు. గురువారం పట్టణంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అతి త్వరలో నియమించబోయే ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు చైర్మన్‌గా చిలకమర్రి నరసింహ నియమించాలని ఈ సందర్భంగా సంతోష్ కుమార్ కోరారు.

## బహిర్భూమికి వెళ్లి వృద్ధుడు మృతి

**నవతెలంగాణ-భిక్కనూర్**

బహిర్భూమికి వెళ్లి చెరువులో పడి వృద్ధుడు మరణించిన ఘటన భిక్కనూర్ పట్టణ కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబీకులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన బాల నర్సయ్య (78) తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లి వస్తానని వెళ్లి కండ్లు సరిగ్గా కనబడక ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి మరణించాడు. స్థానికులు గమనించి పోలీసులకు, కుటుంబీకులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని చెరువులో నుండి బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రుణమాఫీ ప్రకటన పట్ల హర్షం

- పలుచోట్ల సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు

**నవతెలంగాణ-విలేకరుల బృందం**

సీఎం కేసీఆర్ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తామని ప్రకటించినందుకు గానూ గురువారం బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు సీఎం కేసీఆర్‌తో పాటు, పలువురు ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

**రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్..**

**ఎల్లారెడ్డి:** సీఎం కేసీఆర్ లక్ష రూపాయల రుణమాఫీ ప్రకటించటంతో ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిలో అంబేద్కర్ చౌరస్తా నుంచి గాంధీ చౌక్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీచౌక్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, జలందర్‌రెడ్డి, అధిములం సతీష్, నాగిరెడ్డిపేట జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, ప్రాథమిక సహకార సంఘాల చైర్మన్‌లు డైరెక్టర్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పెద్దకొడప్‌గల్ :** మండల కేంద్రంలోని గాంధీచౌక్‌లో ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు తిర్మల్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

**భిక్కనూర్ :** పట్టణ కేంద్రంలో తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, ఎంపీపీ గాల్‌రెడ్డి, జడ్పిటిసి పద్మ నాగభూషణం గౌడ్, వైస్ ఎంపీపీ యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఎడపల్లి :** జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజితా యాదవ్ తదితరులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కే శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

**వర్ని :** చందూర్ సొసైటీ, వర్ని సెంటర్, మోస్రా బస్టాండ్ ప్రాంతంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి మండల ఏఎంసి చైర్మన్ మూడ్ కవిత అంబర్ సింగ్, పిఏసిఎస్ చైర్మన్ ప్యారం అశోక్, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కుమ్మరి బాబు, ఏఎంసి వైస్ చైర్మన్ గోపాల్, చైర్మన్ నామాల సాయిబాబా, జాకోరా చైర్మన్ కృష్ణరెడ్డి, గోవూర్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డి: కేసీఆర్‌చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే



బోధన్‌లో..

**బోధన్ :** ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించడంతో బోధన్, సాలూర మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. సాలూర మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద హూన్స, సాలూర, గ్రామాల ప్రజాప్రతినిధులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మెన్ అల్లె జనార్ధన్ మాట్లాడుతూ రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఐడీసీఎంఎస్ డైరెక్టర్ రాజాగౌడ్, రైతు నాయకులు వెంకట్ పటేల్, శివకాంత్ పటేల్, కేజీ గంగారాం, సరిడే సాయిలు, సురేష్ పటేల్, యూత్ నాయకులు మజార్, షేక్ మౌలా తదితరులు పాల్గొన్నారు.

**రాజంపేట్ :** మండలంలోని ఆరెపల్లి గ్రామంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు పాలభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బిక్కాజి బలవంతరావు, సర్పంచ్ కొమ్ము యాదగిరి, సీనియర్ నాయకులు మాలిస్ కమలాకర్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు చెవుల మాణిక్యం, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి లచ్చవోళ్ళ నరేష్, సొసైటీ డైరెక్టర్ రామ్ సింగ్, వార్డ్ మెంబర్ చెవుల సంతోష్, వార్డ్ మెంబర్ రవీందర్, బిక్కాజి భూంరావ్, పోలీస్ రాజేంద్ర రావు, బిక్కాజి భాస్కరరావు, రెస్మాయి వెంకట్రావు, రెస్మాయి భాస్కర్ రావు, గడ్డమీది రాజు, చాకలి శ్యామయ్య, చాకలి లక్ష్మణ్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**కోటగిరి :** ఉమ్మడి రైతులు సంబరాలు నిర్వహించారు. మండల రైతు కన్వీనర్ కొల్లూరు కిషోర్ బాబు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఏజాస్‌ఖాన్ ఆధర్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్, సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.

**సదాశివనగర్ :** మండల కేంద్రంలో సీఎం కేసీఆర్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొలిపల్లి మహేందర్‌రెడ్డి, జెడ్పిటిసి కమిలి నర్సింలు, ఎంపీపీ గైని అనసూయ, స్థానిక సర్పంచ్ బద్దం శ్రీనివాస్ రెడ్డి, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు మోహినుద్దీన్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పాపనోళ్ల బీరయ్య బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గాదారి అశోక్‌రెడ్డి, గిరిజన నాయకులు శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**రెంజల్ :** మండలంలోని సాటాపూర్ గ్రామ చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వికార్ పాషా, ఎంపీటీసీ ఎస్.కె అహ్మద్, మండల ఉపాధ్యక్షులు హాజీ ఖాన్, రైతు నాయకులు చంద్రశేఖర్, కే. సాయిలు, గ్రామ అధ్యక్షులు భూమేష్, యువత పాల్గొన్నారు. అలాగే రెంజల్ మండల కేంద్రంలో, బోర్గాం, నీల, తాడ్‌బిలోలి గ్రామాల్లో పాలాభిషేకం చేపట్టారు.

**నసురుల్లాబాద్ :** మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదుట సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి చిత్రపటాలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. మండలంలోని హాజీపూర్, సంగెం, మిర్జాపూర్, మైలారం, నసురుల్లాబాద్, దుర్కి, నాచుపల్లి సొసైటీల వద్ద ఘనంగా పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్, ఎంపిపి పాల్త్య విఠల్, నాయకులు మారుతి పటేల్, గంగారాం, సాయగౌడ్, నర్సింలు గౌడ్, మైషగౌడ్, ప్రతాప్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

**జుక్కల్ :** రాష్ట్రంలో ప్రజారంజకమైన పాలన కేసీఆర్ ఆధ్వర్యంలో కొనసాగుతోందని మండలాధ్యక్షుడు మాదారావ్ దేశాయి, జుక్కల్ ఎంపీపీ యశోదా నీలు పటేల్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో రైతు రుణ మాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి కేసిఆర్, ఎమ్మెలే హన్మంత్ షిండే, ఎంపి బీబీ పాటిల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో విండో చైర్మెన్ శివానంద్, వైస్ ఎంపీపీ ఉమాకాంత్, జుక్కల్ సర్పంచ్ రాములు, బీఆర్ఎస్ నాయకులు సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**లింగంపేట్ :** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోస్ట్‌మెన్‌కు సన్మానం



పోస్ట్‌మేన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**నవతెలంగాణ-లింగంపేట్**

లింగంపేట్ గ్రామానికి చెందిన మమ్మద్ గౌస్ ఉద్దీన్ 40 సంవత్సరాలుగా పోస్ట్‌మెన్‌గా ప్రజలకు మెరుగైన సేవలు అందించారని లింగంపేట్ మండల తపాల శాఖ అధికారి ఎస్‌పీఎం అంబర్ సింగ్ అన్నారు. గురువారం ఆయన ఉద్యోగ విరమణ పొందారు. ఆయనకు తపాల శాఖ కార్యాలయంలో తపాల శాఖ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీపీఎంలు లింగం, నితీన్‌రెడ్డి, వినోద్, మారుతి, రోషన్, మనీషా, రమ్య, మంజుల, వర్ష, జుబేర్, సలవుద్దీన్, బాలరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ కణతిని తొలగించిన వైద్యులు

**నవతెలంగాణ-ఎల్లారెడ్డి**

పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర వైద్యులు డాక్టర్ నాగేశ్వరరావు ఆపరేషన్ ద్వారా పేషంట్ కడుపు నుంచి 6 కేజీల భారీ కణతిని గురువారం తొలిగించారు. వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సిర్గాపూర్ మండలం పోచపూర్ గ్రామానికి చెందిన కమల గత కొన్నిరోజులుగా కడుపునొప్పితో బాధపడుతోంది. గురువారం స్కానింగ్ చేసిన వైద్యులు భారీ కణతిని గుర్తించి ఆపరేషన్ ద్వారా తొలిగించినట్లు తెలిపారు. ప్రస్తుతం పేషంట్ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## బీఆర్ఎస్‌లోకి సొసైటీ డైరెక్టర్ విజయ లక్ష్మి



బీఆర్ఎస్‌లో చేరుతున్న విజయలక్ష్మి భాస్కర్‌రెడ్డి

**నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్**

మండల కేంద్రానికి చెందిన పట్లోళ్ల విజయలక్ష్మి భాస్కర్‌రెడ్డి గత సొసైటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి సొసైటీ డైరెక్టర్‌గా గెలుపొందారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వీరికి జుక్కల్ శాసన సభ్యులు హన్మంత్ షిండే పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన సొసైటీ డైరెక్టర్ విజయలక్ష్మి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నారని రాష్టంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, సర్పంచ్ తిర్మల్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షులు చిప్పరమేష్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సాయిరెడ్డి, హన్మంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

**నవతెలంగాణ-గాంధారి**

మండలంలోని మతుసంగెం, పెట్‌సంగెం గ్రామాలలో కామారెడ్డి మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ కే.రాంసింగ్, ఎస్‌వీ శ్రీజ హాస్పిటల్ గాంధారి ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మతుసంగెం సర్పంచ్ కమ్మరి భాస్కర్, ఉప సర్పంచ్ సంగరావ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

**నవతెలంగాణ-భిక్కనూర్**

కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను వెంటనే పరిష్కరించి, రెగ్యులరైజ్ చేయాలని యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.నారాయణ గుప్తా ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని బీటీఎస్ వద్ద ఉన్నా తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. 12 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న 1445 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ యాలాద్రి, డాక్టర్ సునీత, డాక్టర్ నరసయ్య, డాక్టర్ రమాదేవి, డాక్టర్ నిరంజన్, సరిత, వైశాలి, శ్రీమాతా, దిలీప్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

**నవతెలంగాణ-భిక్కనూర్**

పట్టణానికి చెందిన బచ్చగారి వెంకటి గుండె నొప్పితో బుధవారం రాత్రి మృతిచెందాడు. వెంకటి గత కొన్ని సంవత్సరాలుగా మండల కేంద్రం శివారులో ఉన్న స్టీల్ కంపెనీలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. విషయం తెలుసుకున్న కంపెనీ మేనేజర్ అమిత్, అసిస్టెంట్ మేనేజర్ వడ్లూరి కిరణ్, కంపెనీ కాంట్రాక్టర్ గుండ్ల సిద్ధిరాములు రూ.30వేల నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే వెంకటికి స్థానిక సింగిల్ విండో సొసైటీలో సభ్యత్వం ఉండడంతో సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య అంత్యక్రియల నిమిత్తం 3 వేల రూపాయల నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో సొసైటీ ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు మహిపాల్‌రెడ్డి, నర్సింలు, మద్దూరి నర్సింలు, సాయిలు, మల్లేశం తదితరులున్నారు.

## పంచాయతీ కార్యదర్శుల పనితీరు పరిశీలన

**నవతెలంగాణ-భిక్కనూర్**

మండలంలో 4 సంవత్సరాలు గ్రామపంచాయతీలో విధులు పూర్తి చేసుకున్న పంచాయతీ కార్యదర్శుల పనితీరును జిల్లా అడిషనల్ కలెక్టర్ మను చౌదరి, డీఎస్పీ ప్రకాష్, ఎఫ్.డి.ఓ గోపాల్‌రావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని అంతంపల్లి, లక్ష్మీదేవునిపల్లి, కాచాపూర్, అయ్యవారిపల్లి, ఇసన్నపల్లి, భాగిర్థిపల్లి, సిద్ధరామేశ్వరనగర్, గుర్జకుంట, ర్యాగట్లపల్లి, తిప్పాపూర్, మోటాట్‌పల్లి గ్రామాలలో పర్యటించి పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, మురికి కాలువలు, రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక ఇతర పల్లె ప్రగతి పనులను పరిశీలించి పనుల ఆధారంగా పంచాయతీ కార్యదర్శులకు మార్కులు వేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. అంతకుముందు మొదటిసారిగా గ్రామాలకు వచ్చిన అడిషనల్ కలెక్టర్, డీఎస్పీ, ఎఫ్‌డీఓలను ఆయా గ్రామ సర్పంచులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనంతరావు, ఎంపీఓ ప్రవీణ్‌కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు మధు మోహన్‌రెడ్డి, సులోచన సుదర్శన్, సుమలత, రాములు, లక్ష్మి, నాగలక్ష్మి స్వామి, శ్రీనివాస్, మనోహరా రమేష్, అనసూయ, స్వామి, రాజేశ్వరి రాజారెడ్డి, ఆయా గ్రామాల ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

**నవతెలంగాణ-విలేకరుల బృందం**

ఉమ్మడి జిల్లాలోని పలు గ్రామాల్లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉచిత గాలికుంటు నివారణ టీకాలను ప్రజాప్రతినిధులు, అధికారులు వేశారు.

**భిక్కనూర్ :** మండలంలోని కాచాపూర్ గ్రామంలో ఎంపీపీ గాల్ రెడ్డి, జడ్పిటిసి పద్మ నాగభూషణంగౌడ్, పశు వైద్యాధికారి దేవేందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్ధాగౌడ్, పశుసంవర్ధకశాఖ సిబ్బంది అహల్య, ప్రదీప్, బాబు, గోపాలమిత్ర మహేష్‌గౌడ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

**పిట్లం :** గాలికుంటు నివారణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పశు వైద్యాధికారి సంతోష్ సూచించారు. మండలంలోని బండాపల్లి, మార్ధండ గ్రామాలలో గాలికుంటు నివారణ శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండాపల్లి, మార్ధండ గ్రామాలలో 144 గేదెలు, 45 ఆవులకు గాలికుంటు నివారణ టీకాలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచులు రైతులు, పాడి రైతులు పాల్గొన్నారు.



భిక్కనూర్ : టీకాలు వేస్తున్న దృశ్యం

**తాడ్వాయి :** ఉచిత గాలికుంటు టీకాలను మండలంలోని దేమికలాన్ గ్రామంలో సర్పంచ్ దడిగే పౌరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్యాదికారి రాంచంద్రం మాట్లాడుతూ.. సీజన్‌లో వచ్చే వైరస్ వ్యాధి (ఎఫ్ఎండి) నుంచి కాపాడుకోవడానికి 3 నెలలు పైబడిన దూడలకు, చూలు కట్టిన, పాలు ఇచ్చే అన్ని పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. 146 ఆవులకు, 74 గేదెలకు టీకాలు వేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇందిరా మహిపాల్, డెయిరీ చైర్మన్ రాజిరెడ్డి, సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

**నవతెలంగాణ-విలేకరుల బృందం**

**ఎల్లారెడ్డి:** విద్యార్థులు పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటిస్తే నులి పురుగులను నివారించవచ్చని మత్తమలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య కార్యకర్త ఇందిరా తెలిపారు. మున్సిపల్ పట్టణంలోని బీసీ, ఎస్సీ వసతి గృహంలోని విద్యార్థులకు, ఎల్లారెడ్డి బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. వసతి గృహ నిర్వాహకులు నరేష్, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**బోధన్ :** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సాలూర మండలంలోని హూన్స, సాలూర అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంగామణి, అంగన్వాడీ కార్యకర్త లావణ్య మాట్లాడుతూ.. చిన్న పిల్లల కడుపులో నులి పురుగులు పెరగడం వలన పోషకాహారం లోపం, రక్తహీనతతో ఎప్పుడు అలసట ఉంటారని, శారీరక పెరుగుదల, మానసిక అభివృద్ధిలో మందకొడిగా ఉంటారని అన్నారు.

**భిక్కనూర్ :** పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ రేణు కుమార్ మాట్లాడుతూ పిల్లలలో పోషకాహార లోపం, రక్తహీనత, శారీరక పెరుగుదల వంటి సమస్యలతో ఇబ్బంది పడకుండా ఉండడానికి ఆల్బెండజోల్ తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అశోక్ యాదవ్, ఉపాధ్యాయులు రామాంజనేయులు, ఏఎన్ఎం శ్యామల, ఆశావర్కర్ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



భిక్కనూర్ : మాత్రలు పంపిణీ

**ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి**

ప్రతి విద్యార్థి తమ వ్యక్తిగత పరిశుభ్రతను, చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ చంద్రశేఖర్ విద్యార్థులకు సూచించారు. గురువారం మండలంలోని సిద్ధరామేశ్వరనగర్ గ్రామ సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. అనంతరం విద్యార్థులకు తగు సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ యేమిమా, హెచ్ఈఓ వెంకటరమణ, ఏఎన్ఎం యాదమ్మ, ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, హెచ్ఎస్ బసవయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**రెంజల్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులకు సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, ఎంపీడీవో శంకర్ ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. మొదటి రోజున మండలంలో 11,200ల మంది విద్యార్థిని విద్యార్థులకు ఈ మాత్రలను అందజేసినట్టు డాక్టర్ వినయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఈఓ కరిపే రవీందర్, ఎంపీఓ గౌస్ ఉద్దీన్, ఆరోగ్య సూపర్వైజర్ మాలంబి, పీహెచ్ఎన్ రాణి, ప్రధానోపాధ్యాయులు రెహమాన్, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



రాజంపేట్ : మాత్రలు పంపిణీ చేస్తున్న వైద్యులు

**కోటగిరి :** ఉమ్మడి మండలంలో ఒకటి నుంచి 19 సంవత్సరాల లోపు విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలు అందించినట్లు ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

**రాజంపేట్ :** మండలంలోని అన్ని పాఠశాల విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా రాజంపేట పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ విజయ మహాలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఆరోగ్య సమస్యలు కలగకుండా ప్రతి సంవత్సరం ప్రభుత్వం రెండుసార్లు నులిపురుగు మాత్రలను అందజేస్తున్నట్టు ఆమె తెలిపారు. అనంతరం ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరీష్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు సృజన వ్యాధుల పట్ల, ప్రస్తుతం వస్తున్న కండ్లకలక వ్యాధి గురించి తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే డాక్టర్ దివ్యభారతి, ఏఎన్ఎం స్వప్న, నీరజ, సూపర్వైజర్ గంగామణి తదితరులు పాల్గొన్నారు.

## మగ్గం శిక్షణలో పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు పంపిణీ



సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**నవతెలంగాణ-జుక్కల్**

మగ్గంలో శిక్షణ పూర్తి చేసుకున్న పలువురికి సర్టిఫికెట్లను డీఆర్డీఏ పీడీ సాయన్న చేతుల మీదుగా గురువారం అందచేసినట్టు ఐకేపి ఎపీఎం తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉమాకాంత్, స్థానిక సర్పంచ్ బొంపెలి రాములు, విండో చైర్మెన్ శివానంద్, బీఆర్ఎస్ నాయకులు నీలుపటేల్, సాయాగౌడ్, మాదారావ్ దేశాయి, స్వయం ఉపాధి డైరెక్టర్ శ్రీనివాస్, కోఆర్డినేటర్ రామకృష్ణ, ట్రైనర్ ఫరీదా, ఏపీఎం సత్యనారాయణ, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో బుధవారం వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి చేతుల మీదుగా 36మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు సక్కారం అశోక్, పుప్పాల గంగాధర్, ఎంపీటీసీ సభ్యులు మైలారం సుధాకర్, పిప్పేర అనిల్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## బుల్లెట్ అక్బర్‌ఖాన్‌కు సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



మండల కోఆప్షన్ మెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్‌ను రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ గురువారం శాలువాతో ఘనంగా సన్మానించారు. బుల్లెట్ అక్బర్ ఖాన్ ధర్పల్లి జడ్పీటిసి యువ నాయకుడు బాజిరెడ్డి జగన్ మర్యాద పూర్వకంగా కలిసి మైనార్టీల ఫండ్స్ గురించి మాట్లాడారు. మైనార్టీలకు అతి త్వరలో సంఘాలకు ఫండ్స్ ఇప్పిస్తానని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ హామీ ఇచ్చారని కొ ఆప్షన్ బుల్లెట్ అక్బర్ ఖాన్ తెలిపారు. మైనారిటీల అభివద్ధి కొరకు నిరంతరం కషి చేస్తున్న అక్బర్ ఖాన్ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

## రైతులను ఆదుకునే ప్రభుత్వం బీఆర్ఎస్

నవతెలంగాణ-సిరికొండ



ప్రకతి వైపరిత్యాలవల్ల జరిగే నష్టాలను అదేవిధంగా రైతులు పంటల కోసం తీసుకున్న రుణాలను రైతులకు ఉచిత విద్యుత్తును తదితర విషయాలలో ఎల్లవేళలా రైతులను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ అని చిన్నవాల్గొట్ గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ప్యాట్ల లింబాద్రి అన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చారని, రైతులు ముఖ్యమంత్రికి ఎల్లవేళలా రుణపడి ఉంటారని అన్నారు. అదేవిధంగా రూరల్ ఎమ్మెల్యే, టి ఎస్ ఆర్ టి సి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా ఒలంపిక్ సంఘం ఉపాధ్యక్షులు, ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్‌కు రైతుల తరపున కతజ్ఞతలు తెలిపారు. ఆయనతోపాటు టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దడివే గణేష్, బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

## విద్యార్థుల ఆరోగ్య సమస్యలపై దృష్టి పెట్టండి

- పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు నరేందర్

నవతెలంగాణ-ఆర్మూర్

వర్షాకాలం అయినందున విద్యార్థుల ఆరోగ్య సమస్యలపై దష్టి పెట్టాలని పిడిఎస్యుజిల్లా అధ్యక్షులు నరేందర్ అన్నారు. కేజీబీవీ, గురుకుల, వసతి గహాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయాలని, వర్షాల కారణంగా దోమలు, ఈగలు, ఇతర కీటకాలవల్ల విద్యార్థులు వ్యాధి బారిన పడకుండా చూసుకోవాలని గురువారం డిప్యూటీ డిఎంహెచ్ఓకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా నరేందర్, ఏరియా ప్రధాన కార్యదర్శి నిఖిల్ మాట్లాడుతూ..మెడికల్ క్యాంపులు, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు. శిథిలావస్థలో ఉన్న హాస్టళ్ళు, పాఠశాలలకు నూతన భవనాలు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు నవీన్, నాయకులు సిద్ధు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## డిచ్‌పల్లి తహసీల్దార్‌గా రాజేందర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి తహసిల్దార్‌గా మాదేశి రాజేందర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జగిత్యాల నుండి బదిలీపై వచ్చారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి శ్రీకాంత్, సూపరింటెండెంట్ మోహమ్మద్ షాఫీ తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ నవనాథపురం 44వ ఇన్‌స్టాలేషన్ వేడుకలు

నవతెలంగాణ-ఆర్మూర్




లయన్స్ క్లబ్ ఆఫ్ నవనాథపురం 44వ ఇన్టాలేషన్ కార్యక్రమంలో లయన్ మ్యాక మోహన్ దాస్ అధ్యక్షులుగా లయన్ చెరుకు పతి రాజ్ సెక్రెటరీగా లయన్ రఫీద్దీన్ కోశాధికారిగా ఇటీవల ప్రమాణస్వీకారాం చేశారు. పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ చెన్న రవికుమార్ అధ్వర్యంలో లయన్స్ క్లబ్ మెంబెర్‌గా సామాజిక సేవకులు, యువజన నాయకులు మల్యాల నర్సారెడ్డి (ఎంఎన్ఆర్) లయన్స్ క్లబ్ సేవలకు అకర్షితులు అయి లయన్స్ క్లబ్‌లో జాయిన్ అయి ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో చీఫ్ గెస్ట్ లయన్ భశ్వేషార్ రావు ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ లయన్ శ్యామ్ కుమార్, ఇండిక్షన్ ఆఫీసర్ లయన్ కిషోర్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ అదనపు డిసిపి (లా అండ్ ఆర్డర్ ) బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్



బాధ్యతలు స్వీకరిస్తున్న జయ్‌రామ్

నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్‌లో నూతనంగా వచ్చిన అదనపు డీసిపి ( లా అండ్ ఆర్డర్) ఎస్. జయ్‌రామ్ పోలీస్ కార్యాలయం లో గురువా రం బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా కొత్తగా వచ్చిన అధికారిని పోలీస్ అధికారులు పుష్పగుచ్చాలు ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతల పర్యవేక్షణకు ప్రత్యేకంగా కషి చేస్తానని ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమావేశాలు సైతం ఏర్పాటు చేసి నేరాల నియంత్రణకు కషి చేస్తానని తెలిపారు.

## నేటి కార్మిక గర్జన జయప్రదం చేయండి ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నేడు హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద జరిగే కార్మిక గర్జన ను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ అన్నారు. శ్రామిక భవన్, కోటగల్లిలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేసి, రెగ్యులరైజ్ చేయాలని, సంఘటిత, అసంఘటిత కార్మికులకు పని భద్రత, ఉద్యోగ భద్రత కల్పించాలని, మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు కోడ్‌లను రద్దు చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎం.ముత్తన్న జిల్లా ఉపాధ్యక్షులు వెంకన్న జిల్లా నాయకులు బి.లింగం పాల్గొన్నారు.

## రుణమాఫీ సంబరాలు



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-భీంగల్

. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రైతులకు రణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించడంతో పట్టణకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు బస్టాండ్ ప్రాంతంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.కార్యక్రమంలో జెడ్పీటీసి రవి, యంపిపి మహేష్, మండల అధ్యక్షుడు నర్సయ్య, రైతు బంధుమండల అధ్యక్షుడు శర్మనాయక్ పాల్గొన్నారు.

## వడ్డీ కోసం రైతుబంధు డబ్బులు పట్టుకోవద్దు

- రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రైతులకు రైతు బంధు డబ్బులు పట్టుకోకుండా నేరుగా ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్ కోరారు. గురువారం నిజామాబాద్ కలెక్టరేట్ లోని లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు కు తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడాన్ని హర్షిస్తున్నామని, ఇప్పటికే రైతులకి వడ్డీ కింద రైతుబంధు డబ్బులు, యాసంగి పంటల వడ్ల డబ్బులు లోన్ కింద జమ చేసుకున్నవి తిరిగి రైతులకు ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. రైతుల రుణాలు అన్నింటిని మాఫీ చేయాలని కోరారు. తిరిగి కొత్త రుణాలు మంజూరు చేయాలని బ్యాంకు మేనేజర్ల కి ఆదేశాలు ప్రభుత్వం ఇవ్వాలని శోభన్ కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్, అధ్యక్షులు ఎం.గంగాధరప్ప, జిల్లా ఉపాధ్యక్షులు భూమన్న, దేవేందర్ సింగ్, సహాయ కార్యదర్శులు నేరేడు గంగామణి, బుర్ర సత్యనారాయణ, కమిటీ సభ్యులు రామ్సింగ్ నాయక్, రాజన్న, పద్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏర్గట్ల తహసీల్దార్‌గా మహమ్మద్ యూసుఫ్

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల మండల తహసీల్దార్‌గా మహమ్మద్ యూసుఫ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో జగిత్యాల జిల్లాలో తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన యూసుఫ్ బదిలీపై వచ్చారు. బాధ్యతల నిర్వహణలో మండల ప్రజలు సహకరించాలని కోరారు.

## ఆల్బెండజోల్ మాత్రలతో నులిపురుగుల నివారణ

- విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



కమ్మర్‌పల్లి: విద్యార్థులకు నులిపురుగుల నివారణా మాత్రలు వేస్తున్న వైద్యులు

పిల్లల్లో నులి పురుగులు ఉంటే రక్తహీనత, పోషకాహార లోపంతో బాధపడతారని చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ సుప్రియ అన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని బషీరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుప్రియ మాట్లాడుతూ... పిల్లల్లో నులి పురుగులు ఉంటే రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, బలహీనత, ఆందోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు బరువు తగ్గడం, తదితర లక్షణాలు కనిపిస్తాయన్నారు. పిల్లలు ఆరు బయట మలమూత్ర విసర్జన చేయకూడదని, కాళ్లు చేతులను తినడానికి ముందు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి అని ఆమె సూచించారు. పీహెచ్‌సీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రాలను గురువారం వేసినట్లు తెలిపారు. ఈరోజు హాజరుకాని విద్యార్థులకు ఈనెల 10న వేస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి సత్యనారాయణ, ఏఎన్ఎంలు అరుణ, రూప, ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**జక్రాన్‌పల్లి :** నట్టల నివారణ మాత్రలతో శారీరక అభివృద్ధి జరుగుతుందని ఏఎన్ఎం జ్యోతి అన్నారు. మండలంలోని తొర్లికొండ ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు నట్టల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు జంగం అశోక్, ఆశ వర్కర్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**డిచ్‌పల్లి:** తెలంగాణ గిరిజన బాలికల పాఠశాల, కళాశాలలో ఇందల్ వాయి మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ అధ్వర్యంలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందల్‌వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డిచ్ పల్లి, ఇందల్ వాయి మండలాల్లోని 19 ఏండ్లలోపు మొత్తం 28337 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రెండు సంవత్సరాలలోపు పిల్లలకు సగం మాత్ర వేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, ఆశా కార్యకర్త బండ ప్రమీల, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు శ్రీలత, అంగన్వాడీ కార్యకర్తలు వనజా, నర్సు సీత పాల్గొన్నారు.

**సిరికొండ:** మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అరవింద్ నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. ఫిబ్రవరి10, ఆగస్టు 10న ఈ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ఓ అనంత్ రావు, ఏఎన్ఎమ్ స్వరూప, ప్రధానోపాధ్యాయురాలు సీతాదేవి, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# 50మంది పిల్లలను పట్టుకున్నాం

- ఇన్‌ఛార్జి సీపీ ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆపరేషన్ ముస్కాన్-9లో నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో50 మంది పిల్లలను పట్టుకున్నట్టు నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమిషనర్ సిహెచ్. ప్రవీణ్ కుమార్ తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలో ఆపరేషన్ ముస్కాన్ - 9 కార్యక్రమం జూలై ఒకటి నుండి 31వరకు కొనసాగిందని అన్నారు. 18 సంవత్సరాల్లోపు తప్పిపోయిన, వదిలివేయబడిన, కార్మికులుగా ఉన్న బాలబాలికలు ఉన్నట్లయితే అలాంటి వారి సమాచారం సేకరించామని తెలిపారు. వారితో పనిచేయించిన యాజమానిపై కేసు నమోదు చేయడం కాని లేదా వారి తల్లి దండ్రులకు కౌన్సిలింగ్ చేసి అప్పగించడంకాని, తల్లి దండ్రులు లేని వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటి (సి.డబ్ల్యు.సి) వారికి అప్పగించడం జరుగుతుందన్నారు. ఇందులో నిజామాబాద్ డివిజన్‌లో ఒకటవ పోలీస్ స్టేషన్‌లో ఒకరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు. మిగితా పిల్లల్ని వారి తల్లితండ్రులకు అప్పజెప్పడం జరిగిందని తెలిపారు. తప్పిపోయిన పిల్లల వివరాలను దర్పన్ యాప్‌లో నమోదు చేసి వారి అడ్రస్ లను గుర్తించడానికి ప్రయత్నించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఆపరేషన్ ముస్కాన్ లో పట్టుకున్న పిల్లల వివరాలు ఈ విధంగా ఉన్నాయని తెలిపారు. సబ్ డివిజన్ వారిగా గుర్తించిన బాలల వివరాల సంఖ్య నిజామాబాద్ 19, ఆర్మూర్ 14, బోధన్ 17 మొత్తం 50 మంది బాలలను గుర్తించినట్లు తెలిపారు. కౌన్సిలింగ్ చేసి వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన సంఖ్య ఈ విధంగా ఉందన్నారు.నిజామాబాద్ 19,ఆర్మూర్ 14, బోధన్17, మొత్తం50 అని తెలిపారు. కావున ప్రజలు తప్పిపోయిన, పనిచేయుచున్న, వదిలివేయబడిన బాలబాలికల సమాచారం తెలిసినట్లయితే సంబంధిత ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు. ఇలాంటి వారి సమాచారం డయల్ 100, సెల్ నెంబర్ 87126-59777 ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# బీమాతో రైతు కుటుంబాలకు ఆర్థిక భరోసా

- భీంగల్ ఏడీఏ కాంపటి మల్లయ్య

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



బీమా మంజూరు పత్రాలను అందజేస్తున్న ఏడీఏ

రైతు బీమాతో రైతు కుటుంబాలకు ఆర్థికంగా భరోసా లభిస్తుందని భీంగల్ ఏడిఏ కాంపటి మల్లయ్య అన్నారు. మండలంలోని ఉప్లూర్ గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన అంగరి శ్రీనివాస్, ఎనెడ్ల రాజారెడ్డి అనే రైతులకు రైతు బీమాలో భాగంగా మంజూరైన ఇన్సూరెన్స్ మంజూరు పత్రాలను స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి కుటుంబ సభ్యులకు అందజేశారు. మతి చెందిన ఇద్దరు రైతుల నామినీ ( లబ్దిదారులకు) బ్యాంక్ ఖాతాలో ఒక్కొకరికి రూ.5 లక్షల చొప్పున జమ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పిప్పేర అనిల్, కమ్మర్ పల్లి సింగిల్ విండో చైర్మన్ రేగుంట దేవేందర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, రైతు బంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ బద్దం భాస్కర్ రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి రమేష్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అవారి మురళి, మాజీ సర్పంచ్ మాసం రాజేశ్వర్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పడకలను పెంచాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ




ధర్నా చేస్తున్న ఆస్పత్రి సిబ్బంది

ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి 1000 పడకలకు, బోధన్ జిల్లా ఆస్పత్రి 250 పడకలకు పెంచాలని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) ముందు తెలంగాణ మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఆర్ఎంఓ దివ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య, యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో నిజామాబాద్, బోధన్ ఆస్పత్రిలో ప్రతిరోజు పెరుగుతున్న ఔట్ పేషంట్ (ఓపి), ఇన్ పేషెంట్ (ఐపి)లను ప్రభుత్వం దష్టిలో పెట్టుకొని నగరంలోని ప్రభుత్వ ఆసువత్రి పడకల సంఖ్యను వెయ్యికి, బోధన్ జిల్లా ఆస్పత్రిలో పడకల సంఖ్యను 250 కి పెంచాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని ఆసుపత్రిలో శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ వారి సంఖ్యను పెంచాలని అన్నారు. నాలుగు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం శానిటేషన్‌కోసం ఆస్పత్రులకు బడ్జెట్ విడుదల చేయకపోవటం మూలంగా కార్మికులకు సదరు కాంట్రాక్టర్ వేతనాలు నిలుపుదల చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ఓపి, ఐపి దష్టిలో పెట్టుకొని డాక్టర్లను, నర్సులను, ఇతర సిబ్బందిని పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు హైమది, భాగ్యలక్ష్మి, స్వరూప, నర్సయ్య, రెడ్డి, భారతి, శానిటేషన్, పేషంట్ కేర్ కార్మికులు పాల్గొన్నారు.

# వరద బాధితుల సహాయ నిధి సేకరణ

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ..

నవతెలంగాణ-కంఠేశ్వర్



విరాళాలు సేకరిస్తున్న నాయకులు

వరద బాధితుల సహాయ నిధి సేకరించినట్టు సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన వర్షాల మూలంగా అకాల వర్షాలకు వరదలకు రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఇండ్లు మునిగిపోయి సర్వస్వం వరదల్లో కొట్టుకుపోవడంతో పాటు నిరాశ్రయులైన పేదలను ఆదుకోవటంకోసం విరాళాలు సేకరించామన్నారు. చెరువులు, వాగులు వరదలతో ఉప్పొంగి కట్టలు తెగి పంట పొలాల్లో ఇసుకమేటలు వేయడంతోపాటు పంటలు మునిగిపోయి రైతాంగం తీవ్ర నష్టాల పాలయ్యారన్నారు. వారిని ఆదుకోవటానికి తమ వంతు సహకారాన్ని అందించాలని ఒకరోజు విరాళాల సేకరణకు సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లాలో విరాళాల సేకరించామన్నారు. వచ్చిన విరాళాలను రాష్ట్ర కేంద్రం ద్వారా బాధితులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వరద బాధితుల సహాయార్థం సహకరించిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని నిధులను విడుదల చేసి ప్రజలను, రైతులను ఆదుకో వాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధు లను రాబట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కషి చేయడంతోపాటు జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ బిజెపి పార్లమెంట్ సభ్యులు నిధుల రాబట్టడంపై దష్టి పెట్టాలని ఆయన అన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఒకరికొకరు తోడుగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు విశాల్, గణేష్ సాయిలు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలోని వివిధ గ్రామాల సభ్యులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. స్థానిక మండల ప్రజాపక్ష కార్యాలయంలో 33 మంది లబ్దిదారు కళ్యాణ లక్ష్మి చెక్కులు, నలుగురికి షాదీ ముబారక్ చెక్కులు మంజూరు కాగా వాటిని ఎంపీపీ శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుజాత ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మోర్తాడ్ సర్పంచ్ ధరణి వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్నవారికి అండగా మంత్రి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కష్టాల్లో ఉన్న వారికి నేనున్నానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అండగా నిలుస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తెడ్డు కిరీటి అన్నారు. గురువారం మండలంలోని హాసకొత్తూర్ గ్రామంలో ముగ్గురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు చేసిన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కే. చిన్న లక్ష్మికి రూ. 62,500, ఎం. శంకర్‌కు రూ 60వేలు, చేరాల ప్రశాంత్‌కు రూ. 26,500 ఆర్థిక సహాయం చెక్కులను బీఆర్ఎస్ నాయకులు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి గ్రామ కో ఆర్డినేటర్ నోముల నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బక్కూరి గోపి, మాజీ ఎంపీటీసీ తెడ్డు రాజన్న, గడ్డం భాస్కర్, ఎలేటి లింగారెడ్డి, భుఖ్య మోహన్, గడ్డం రాజేష్, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హాస కొత్తూర్ గ్రామానికి చెందిన యువకుడు ఆమోస్ కుటుంబానికి గురువారం భారతీయ జనతా పార్టీ కమ్మర్‌పల్లి మండల శాఖ తరపున రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆమోస్ అనారోగ్యంతో మృతిచెందడంతో విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కట్ట సంజీవ్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకుడు సంత లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎంపీపీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని సికింద్రాపూర్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎంపీపీ కుంచాల విమల రాజు గురువారం అందజేశారు. గుండ్ల ప్రదీప్‌కు లక్షా25వేల చెక్కు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగామణి గంగాధర్ మాజీ ఎంపీపీ మైదం రాజన్న, కుంచాల్ రాజు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాధులపై ఎస్ఎస్ఆర్ కళాశాల విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ప్రభుత్వ హెూమియో డిస్పెన్సరీ వైద్య నిపుణులు డాక్టర్ కె.లక్ష్మణ్ రావు మాట్లాడుతూ... వర్షాకాలంలో వచ్చే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డీహైడ్రేషన్, వాంతులు వంటి వ్యాధులు వ్యాపించవచ్చని తెలిపారు. విద్యార్థులకు ఆయుష్ కర దీపికలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మరయ్య గౌడ్, హెూమియో సిబ్బంది, భిక్షపతి, అర్సపల్లి ఆశావర్కర్లు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

మండలంలో విధులు నిర్వర్తించి, బదిలీపై కామారెడ్డి జిల్లాకు వెళ్తున్న తహసిల్దార్ సురేష్‌ను స్థానిక ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. రైతు వేదిక భవనంలో తహసిల్దార్ సురేష్‌ను శాలువా పూలమాలతో సత్కరించి, మిఠాయిలు తినిపించారు. తహసిల్దార్‌గా అందించిన సేవలను కొనియాడారు. బదిలీపై కామారెడ్డి జిల్లాకు వెళ్తున్నందున అక్కడ కూడా మంచి పేరు, ప్రతిష్టలు సంపాదించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దం రాజేశ్వర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రైతు విభాగం మండల అధ్యక్షుడు బద్దం రాజశేఖర్, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మల్యాల సుభాష్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

## వైద్యశిబిరం ఏర్పాటు చేయాలి: పిడిఎస్‌యు

నవతెలంగాణ-భీంగల్

రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపిస్తున్న కళ్ళ కలక వ్యాధి నుండి విద్యార్థులను రక్షించేందుకు పాఠశాలల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని పిడిఎస్‌యు మండల అధ్యక్షుడు నరసింహ కోరారు. ఈమేరకు గురువారం పట్టణకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ అజయ్‌పవర్‌కు వినతిపత్రం అందజేశారు. మహేంధర్, అరవింద్, అభి తదితరులు పాల్గొన్నారు.